

కొత్తూరు: దిమిలిలో ఫ్యాన్ గుర్తును చూపిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: గుత్తావల్లిలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాసంక్షేమమే.. వైఎస్సార్‌సీపీ అజెండా



బూర్జ: లాభంలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



పాతపట్నం: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ, జెడ్పీటీసీ ఉషారాణి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: చింతలపేటలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజా సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని చింతలపేట, బొబ్బిలిపేట గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.

బూర్జ: మండలంలోని కాలపర్తి, చలికాం, సుంకరిపేట, గుత్తావల్లి, లాభం, నారాయణపురం గ్రామాల్లో ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా తనను, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

పాతపట్నం: ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని చిన్నలొగిడి, పెద్దలొగిడి, కుంచాడపేట, లాబర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



కొత్తూరు: మాకవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: పేదల కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఓటర్లను కోరారు. మండలంలోని పానుటూరు, కుద్దిగాం, మాకవరం, రాయల, దిమిలి, కురిగాం, కౌశల్యాపురం, బలద, హింస, కడుము గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది బైక్‌లతో ర్యాలీ చేపట్టారు.

పాతపట్నం: మండల కేంద్రంలోని శివశంకర్ కాలనీ 4, 5, 6వ వీధుల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ, జెడ్పీటీసీ లింగాల ఉషారాణి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మెళియాపుట్టి: మండలంలోని మర్రిపాడు.కె సచివాలయం పరిధిలోని మురికింటి భద్ర, జర్రిభద్ర తదితర గ్రామాల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీక్రిష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపంచాలని కోరారు.



పాతపట్నం: పెద్దలొగిడిలో వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: పానుటూరు నుంచి కుద్దిగాం వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: మురికింటిభద్రలో ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

తాగునీటి సరఫరాకు చర్యలు

హిరమండలం: వేసవిలో తాగునీటి ఎద్దడని అధిగమించేందుకు హిరమండలంలో కుళాయిల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నట్లు ఈఓ నర్సింగరావు తెలిరావు. మేజర్ పంచాయతీలో రక్షిత మంచినీటి ఓవర్ హెడ్‌ట్యాంక్‌ను మంగళవారం పరిశుభ్రం చేయించారు. తాగునీటి వసతుల్లో బ్లీచింగ్ చల్లించారు. ఈఓ మాట్లాడుతూ కుళాయిల ద్వారా బురదనీరు రావడంతో రక్షిత తాగునీటి ట్యాంక్‌లను పరిశుభ్రం చేయించినట్లు తెలిపారు. ప్రతీరోజు కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సుభలయలో పెద్ద పండగలు జరుగుతున్న సందర్భంగా తాగునీటికి ఇబ్బంది కలగకుండా వాటర్ ట్యాంక్ వాహనాల ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నామన్నారు.

సేవలతోనే గుర్తింపు

మెళియాపుట్టి: మండలంలోని కరజాడ గ్రామ పంచాయతీలో వీఆర్వోగా విధులు నిర్వహించిన పెరుమర కూర్మారావు పదవీ విరమణ పొందారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. తోటి ఉద్యోగులు పలువురు మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో పదవీవిరమణ తప్పదని, చేసిన సేవలే గుర్తింపునిస్తాయన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



జన్నోడుగూడలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ త్రివిక్రమరావు

కొత్తూరు: మండలంలోని ఆల్తి గ్రామ పంచాయతీ పరిధిలోని తామరగూడ, నాయుడుగూడ, దిగువరాయిగూడ, జన్నోడు గూడతోపాటు పలు గిరిజన గ్రామాల్లో సాగు చేస్తున్న జీడి తోటల్లో చేపడుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో త్రివిక్రమరావు మంగళవారం పరిశీలించారు.

202 మంది వేతనదారులు పనులు చేస్తున్నట్లు ఎంపీడీఓ గుర్తించారు. రైతులకు ఉపయోపడేలా పనులు చేయాలన్నారు. ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు లేకున్నా.. ఓటు వేయవచ్చు

హిరమండలం: ఎపిక్ కార్డు (ఓటరు గుర్తింపు కార్డు) లేకపోయినా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డుల్లో ఒక దానిని చూపించవచ్చునని తహసీల్దార్ బి.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ అయిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌బీఐ జారీచేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్ట్, ఫొటోతో ఉన్న పింఛన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పీఎస్‌యూలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు జారీ చేసిన ఫొటోగ్రాఫ్ ఉన్న సర్వీస్ ఐడెంటిటీ కార్డులు చూపించి ఓటు వేయవచ్చన్నారు. వీటితో పాటు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికార గుర్తింపు కార్డులు, భారత ప్రభుత్వ సామాజిక, న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ అందించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు వంటివి వినియోగించి ఓటు వేయవచ్చన్నారు.

సజావుగా ఎన్నికల నిర్వహణ



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎలాంటి లోటుపాట్లుకు తావులేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పీఓలు, ఏపీఓల శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. ఈవీఎంల నిర్వహణ, స్లిప్పులను భద్రపరచడం తదితర అంశాలను క్షుణ్నంగా తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సీహెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జలజీవన స్రవంతిలోకి..

- రూ. 1237 కోట్ల వ్యయంతో జలజీవన్‌మిషన్ పనులు
- తాగునీటి సమస్యలకు చెక్ పెట్టిన ప్రభుత్వం
- ఇప్పటికే పలుచోట్ల ఇంటింటా కుళాయిలు ప్రారంభం



నరుబుజ్జిలి :

గత ప్రభుత్వాల హయాంలో గుక్కెడు తాగు నీటి కోసం కిలోమీటర్ల మేర నడిచిన సందర్భాలు కోకొల్లలు. అనేక గ్రామాల ప్రజలకు చెలమ నీరే ఆధారంగా ఉండేది. వీటన్నింటికి జగనన్న ప్రభుత్వం చరమగీతం పలికింది. కేంద్రం సాయంతో ప్రతి గ్రామానికి పైపులైన్‌లు ఏర్పాటు చేసి రక్షిత పథకాలు నిర్మించి ఇంటింటా కుళాయిలు ఏర్పాటు చేస్తోంది. ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో ట్యాపు లు, కొత్త రక్షిత మంచినీటి పథకాల నిర్మాణం పూర్తి కాగా, మరికొన్ని చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి.



గాలికొదిలేసిన గత పాలకులు..

టీడీపీ హయాంలో జనాభా సామర్థ్యానికి తగిన విధంగా బోర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల తాగు నీటికి జనం ఇబ్బందులు పడేవారు. ఉన్న వనరుల పై తీవ్ర ఒత్తిడి పెరిగి మూన్నాళ్లకే మూలకు చేరేవి. దీంతో జగనన్న ప్రభుత్వం మిషన్ అమలులో నూతన విధానం అవలంభించింది. ప్రతి గ్రామానికి రిగ్‌బోర్లు, రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేసి ప్రతిఇంటికి ట్యాప్‌వేసి నీటిని అందిస్తున్నారు. తాగునీటి అవసరాలు తీరడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పురుషోత్తపురంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం



రొట్టవలసలో అందుబాటులోకి కుళాయి

చెలమ నీటి బాధతప్పింది



మాది వంశధార నదీతీరప్రాంత గ్రామం. వేసవి వచ్చిందంటే గ్రామాల్లో బోర్లు, నేలబావులు ఇంకిపోయేవి. తాగునీటి కోసం బిందెలు పట్టుకొని నది వద్దకు వెళ్లి చెలమ నీరు తేవాల్సి వచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. ఇంటికే కుళాయి పైపులైన్ ద్వారా తాగునీరు అందుతోంది.
– గుగ్గిలి లక్ష్మి, పురుషోత్తపురం, సరుబుజ్జిలి మండలం

నీటి సమస్య తీరింది



తెల్లవారిందంటే తాగునీటి కష్టాలు మొదలయ్యేవి. బోర్లు, నేలబావుల వద్ద గంటల తరబడి వేచి ఉండేవాళం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ప్రతి రోజు స్వచ్ఛమైన తాగునీటిని నేరుగా ఇంటివద్దకే అందిస్తున్నారు.
– మూదడ్ల భద్రమ్మ, రొట్టవలస, సరుబుజ్జిలి మండలం



రొట్టవలసలో కుళాయి నీటితో మహిళలు (ఫైల్)

నియోజకవర్గం	మొత్తం పనులు	కేటాయించిన నిధులు (రూ.కోట్లు)
ఆమదాలవలస	344	157.32
ఎచ్చెర్ల	617	195.22
ఇచ్ఛాపురం	620	138.66
నరసన్నపేట	636	158.82
పలాస	631	150.70
పాతపట్నం	825	177.60
శ్రీకాకుళం	363	98.02
టెక్కలి	786	161.00

పీఓ, ఏపీఓలదే కీలక పాత్ర

- ఆర్వో అప్పారావు



మాట్లాడుతున్న ఆర్వో అప్పారావు

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో నిర్వహణలో పీఓ, ఏపీఓలదే కీలక పాత్ర అని ఆర్వో ఎం.అప్పారావు అన్నారు. పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధులపై పీఓలకు, ఏపీఓలకు శిక్షణా తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల పనితీరుపై పీఓలకు, ఏపీఓలు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల్లో ఒక్క తప్పుకూడా జరగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఏఆర్వో వై.ఎస్.వి.వి.ప్రసాదరావు, డీటీలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంతో ఆర్థికాభివృద్ధి



కుట్టు శిక్షణ తరగతుల గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న లింగరాజు

ఆమదాలవలస రూరల్: మహిళలు వృత్తి నైపుణ్యం సాధిస్తే ఆర్థికాభివృద్ధి పొందవచ్చునని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు ఎన్ని లింగరాజు అన్నారు. మండలంలో అక్కులపేట గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన శిక్షణ పొందిన మహిళలకు గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. పట్టుదలతో శ్రమిస్తే నైపుణ్యంతో మెళకువలు నేర్చుకోవచ్చునని తెలిపారు. కుట్టు శిక్షణ వల్ల మహిళలకు ఎంతో ఆసరగా నిలుస్తుందని తెలిపారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది శిక్షణా తరగతులు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ శిక్షణలు వల్ల ఎంతో మంది మహిళలకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఇన్‌చార్జ్ నర్సింహమూర్తి, సత్యసాయి జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

4న మండల సమావేశం

హిరమండలం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 4వ తేదీ ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి మంగళవారం తెలిపారు. ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన సమావేశం ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తిసమాచారంతో విధిగా హాజరుకావాలన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th september, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of candidate : SHANTHI REDDY 1578/8-179, SHANTI NAGAR, PATHAPATNAM, PATHAPATNAM, SRIKAKULAM, ANDHRA PRADESH, 532213

Name of Political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)
(Independent candidates should write "Independent" here)

Name of Election : ANDHRA PRADESH ASSEMBLY ELECTION 2024

Name of Constituency : 04, PATHAPATNAM CONSTITUENCY

I SHANTHI REDDY (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT, TEKKALI, SRIKAKULAM DISTRICT, ANDHRA PRADESH	FIR NO.64/2024 31-03-2024	PENDING	188 IPC, ALLEGATION OF THE ELECTION CAMPAIGN WITHOUT PERMISSION FROM RETURNING OFFICER, PATHAPATNAM
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of. offence(s) & punishment imposed	Maximum Punishment imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituency.

Sd/- **SHANTHI REDDY,**
PATHAPATNAM